1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 144 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 08 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 144 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 08 April 2025 PAGES : 8 PRICE : 3/-

## నేడు పరిటాల సునీత నియోజకవర్గానికి వెలుతున్న జగన్

ఇటీవల దారుణ హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య

లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

అనంతరం బెంగళూరుకు తిరుగు పయనం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**

వైసీపీ అధినేత జగన్ మాజీ మంత్రి పరిటాల సునీత నియోజకవర్గానికి వెళుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శిస్తారు. రేపు ఉదయం 10.40 గంటలకు చెన్నేకొత్తపల్లికి చేరుకుని అక్కడి నుంచి పాపిరెడ్డిపల్లికి వెళతారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు ఆయన తిరిగి చెన్నేకొత్తపల్లికి చేరుకుని... అక్కడి నుంచి హెలికాప్టర్ లో బెంగళూరుకు బయల్దేరుతారు. ఇటీవల లింగమయ్య హత్యకు గురయ్యారు. టీడీపీ నేతలే ఆయనను దారణంగా హత్య చేశారని వైసీపీ ఆరోపిస్తోంది.

# ట్రంప్ టారిఫ్ వార్...

## కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు

వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్

భారత్ పై 27 శాతం టారిఫ్ పెంపు

దేశీయ ఆక్వారంగం కుదేలవుతోందని చంద్రబాబు ఆందోళన

తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ కేంద్రమంత్రి పియూష్ గోయల్ కు లేఖ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధానికి తెరలేపడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు మొదలయ్యాయి. ఎక్కడో ఉన్న ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇక్కడ ఏపీలోని ఆక్వారంగం కూడా ప్రభావితమవుతోంది. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని, తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా ఉండాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఆక్వా రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన చంద్రబాబు, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి

ముధురైలో ముగిసిన సీపీఎం 24వ అఖిల భారత మహాసభలు

ఎంఏ బేబీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

ఎంఏ బేబీకి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 7)**



సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళకు చెందిన మరియం అలెగ్జాండర్ బేబీ (ఎంఏ బేబీ) ఎన్నికయ్యారు. ఈ నెల 2వ తేదీ నుంచి మిగతా 2లో

## సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను: మమతా బెనర్జీ

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 7)**



పశ్చిమ బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. కొత్త నియామకాలను చేపట్టాలని బెంగాల్ ప్రభుత్వానికి సూచనలు చేసింది. సుప్రీం తీర్పుపై ఉపాధ్యాయులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోనని అన్నారు. తనను జైల్లో పెట్టినా సరే... సుప్రీం తీర్పును అంగీకరించనని చెప్పారు. ఇలా మాట్లాడుతున్నందుకు కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని అన్నారు. తాను బతికున్నంత కాలం ఎవరూ ఉద్యోగం కోల్పోరని చెప్పారు. అందరి ఉద్యోగాలను కాపాడే బాధ్యత తనదని అన్నారు. తనను సవాల్ చేసే వాళ్లకు సమాధానం ఎలా చెప్పాలో తనకు తెలుసని చెప్పారు.

## అరకు అద్భుతమైన ప్రాంతం...



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు అభివృద్ధికి నడుం బిగించారు. పవన్ ఇవాళ అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, అడవి తల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని, నీడనిస్తుందని అన్నారు. అరకు ఒక అద్భుతమైన ప్రాంతమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మిగతా 2లో

## 25 ఏళ్ల తర్వాత ఆ దేశాలకు భారత రాష్ట్రపతి

పోర్చుగల్, స్లోవేకియా దేశాల పర్యటనకు వెళ్లిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 2)**



25 సంవత్సరాల తర్వాత ఆ దేశాలకు భారత రాష్ట్రపతి ఆ దేశాల్లో పర్యటించడం ఇదే మొదటి సారన్న విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి లిస్బన్ భారత్ దౌత్య మిగతా 2లో

## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే మంత్రి అచ్చెన్నాయుడు

వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్

ఏపీలోని ఆక్వారంగంపైనా ప్రభావం

ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇబ్బందులపై చర్చించారు.

ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం




**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం తాజాగా నిధులు విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ మద్ధతుతో అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసినట్లు ప్రకటించింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధితో పాటు అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా అమరావతి అభివృద్ధికి నిధులు విడుదల చేసింది. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టులకు సైతం చేయూతనిచ్చింది. వేల కోట్ల నిధులను ఇప్పటికే అందించింది. ఈ విషయంపై కూటమి పార్టీల ఎంపీలు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా విడుదల చేసిన నిధులతో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్

2





## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)**

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఏపీ సీఐడీని ధర్మాసనం ఆదేశించింది. తాము తదుపరి మిగతా 2లో

## ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు చంద్రబాబుపై జగన్ విమర్శలు

ట్రంప్ టారిఫ్ వార్

ఏపీలో ఆక్వా రంగం దెబ్బతింటోందంటూ

కేంద్రానికి చంద్రబాబు లేఖ

ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా అంటూ జగన్ ఆగ్రహం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 7)**



ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని మండిపడ్డారు. ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఆక్వా రంగంపై పడుతోందని, కేంద్రం చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై జగన్ స్పందించారు. రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగన్ నిలదీశారు. ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? అని విమర్శనాస్త్రాలు సంధించారు.

"100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?

ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి

మధురైలో జరుగుతున్న సీపీఎం 24వ అఖిల భారత మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాశ్ కారత్ ప్రతిపాదించారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ ఎన్నికైనట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. సీతారాం ఏచూరి మరణానంతరం ఆ పదవికి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. ఆయనకు పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి రాజకీయాలపై ఆసక్తి కలిగిన ఎంఏ బేబీ.. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో వివిధ పదవుల్లో కొనసాగారు. 1986 నుంచి 98 వరకు సీపీఎం రాజ్యసభ సభ్యుడిగా, 2005 నుంచి 2016 వరకు రెండు విడతలు ఎమ్మెల్యేగా, 2011 నుంచి ఐదేళ్ల పాటు కేరళ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2012 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2014లో లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# 25 ఏళ్ల తర్వాత ఆ దేశాలకు భారత రాష్ట్రపతి

సంబంధాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ముర్ము పోర్చుగల్ పర్యటన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్, స్లోవేకియా దేశాల పర్యటనకు వెళ్లారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణదీప్ జైస్వాల్ ఆదివారం 'ఎక్స్' వేదికగా తెలియజేశారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్, స్లోవేకియా దేశాల అధికారిక పర్యటనకు బయలుదేరారని ఆయన తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత భారత రాష్ట్రపతి ఈ దేశాల్లో పర్యటించడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనతో రెండు దేశాలతో బహుముఖ సహకారం మరింతగా విస్తరించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్-పోర్చుగల్ దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ద్రౌపది ముర్ము లిస్బన్‌లో పర్యటించనున్నారు.

## ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు చంద్రబాబుపై జగన్ విమర్శలు

డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90 వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64 వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54 వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు" అంటూ జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో (%ఊస్త్ర ఐరివీనీ ప్శితిజీశి%) పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది.

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.వైసీపీ ప్రభుత్వ హాయాంలో మద్యం అమ్మకాలలో అక్రమాలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పలువురిని నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డిని మాత్రం ఇంకా నిందితుడిగా చేర్చలేదు. అయితే, తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందనే భావనలో ఉన్న మిథున్ రెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. అయితే, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండానే బెయిల్ ఎలా ఇవ్వగలమని హైకోర్టు తెలిపింది. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. దీంతో, మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను ఈరోజు విచారించిన సుప్రీంకోర్టు... తాము ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఆదేశించింది.

# అరకు అద్భుతమైన ప్రాంతం...



మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రజల జీవనశైలిని మెరుగుపరచాలని ఆయన పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు కావాలని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి రూ.49 కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రహదారులకు రూ.92 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. పవన్ తన పర్యటనలో భాగంగా పెదపాడు గ్రామంలో గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.






# జనసేన చొరవతో కపాటి పాళెం సమస్య పరిష్కారం ఇదే కూటమి ప్రగతి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)



నెల్లూరు సిటీ కపాటి పాలెం దండు వారి వీధి చెత్త విచ్చలవిడిగా రోడ్లపై పడి ఉందని స్థానిక జనసేన డివిజన్ నాయకులు సనత్ చొరవతో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అధికారులకు ఫోన్లో సమస్యను అధికారులకు సోమవారం తెలియజేయగా గంటల వ్యవధిలో రోడ్ల పై చెత్తా, చెదారం శుభ్రం చేసి, కాలవల సిల్ట్ తీయించడానికి అధికారులు సిద్ధమయ్యారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్న మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, అధికారులు, వర్కర్‌లకు స్థానిక కపాటి వాస్తవ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ నాయకులు సనత్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, 16వ డివిజన్ నాయకుడు నరహరి, 42వ డివిజన్ నాయకుడు షేక్ యాసిన్, మౌనేష్, పవన్, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 100 పీఎండీఎస్ కిట్లు సిద్ధం వ్యవసాయ పథకం మేనేజర్ మాలకొండయ్య




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

ఋతుపవనాల రాక ముందే పొలాన్ని సాగుకు సంసిద్ధం చేసే ప్రక్రియలో భాగంగా 100 పీఎండీఎస కిట్లు తయారు చేసినట్లు ప్రకృతి వ్యవసాయ పథకం జిల్లా మేనేజర్ మాలకొండయ్య తెలిపారు. ప్రీ మాన్‌సూన్‌డ్రై సోవింగ్ ను జిల్లాలోని దగదర్తి మండలం సున్నం బట్టి లోని కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ నందు 100 కిట్లు తయారు చేసారు. వ్యవసాయంలో పీఎండీఎస్ అంటే ఋతుపవనాలకు ముందు పొడి విత్తనాలు అని అర్ధమని, వర్షాకాలం ప్రారంభానికి ముందే, పొడి నేలల్లో విత్తనాలు వేయడం ద్వారా భూమి సారవంతం అవుతుందని, నీటిని సైతం ఆదా చేయవచ్చునని అన్నారు. వర్షాకాలం వచ్చే ముందు, భూమిని దున్ని, విత్తనాలు వేసి, ఆపై వర్షం కోసం వేచి ఉండటాన్ని పీఎండీఎస్ పద్ధతని తెలిపారు. పంటల దిగుబడిని పెంచటంతో పాటు మట్టి కాలుష్యం మరియు మట్టి కొట్టుకుపోవడాన్ని నివారించవచ్చునన్నారు. 20 నుండి 30 రకాల విత్తనాలను 12 నుండి 20 కేజీలు ఒక ఎకరం లో చల్లడం ద్వారా భూమికి బలాన్ని చేకూరుస్తుందని, అలాగే కలుపు శాతం తగ్గుతుందని, భూమి గుల్లబారుతుందని పశువులకు దాణాగా కూడా వాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ యం టి మునిరత్నం, యంయంటిఎల్ హరి చందన పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరంకు సంబంధించి జారీ చేయబడిన ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన విభిన్న ప్రతిభవంతులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. అంధులు, బధిరులు, శారీరక వైకల్య విభాగాల్లో లైబ్రరీ అసిస్టెంట్, టెక్నికల్ విభాగం నందు టైపిస్ట్, కామాటి, ఫిట్టర్ కూలి, పీహెచ్ వర్కర్ మొదలగు ఆరు పోస్టులకు ఎంపికైన దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.



# ఘనంగా బిజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ పరిధిలో ఒంగోలులో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాహలంగా మోటార్ సైకిల్ ర్యాలీతో వివిధ కూడళ్లలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి ఆవిర్భవించి ఈ రోజుకి 45ఏళ్లు అయిందని ఈరోజు నరేంద్ర మోడీ మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రి అయ్యారంటే దానికి కారణం బిజెపి కార్యకర్తలని కొనియాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ , బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల జిల్లా కన్వీనర్ వైసి యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీ 1980న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి అధ్యక్షతన బిజెపి స్థాపించబడిందని, 1984 లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు సీట్లు మాత్రమే సాధించిందని, పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ రెండు సీట్లు నుండి ఈరోజు మూడుసార్లు ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని దేశ ప్రజలు ఎన్నుకున్నారంటే దాని వెనుక బిజెపి కార్యకర్తల కృషి,పట్టుదల,అంకితభావమే కారణమని. నరేంద్ర మోడీ నాయకత్వం పైన దేశ ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ భారతదేశాన్ని రక్షించగల శక్తి ఒక్క భారతీయ జనతా పార్టీ కి మాత్రమే ఉందని గమనించిన ప్రజలు దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా కానీ భారతీయ జనతా పార్టీ బిజయ దుందుభి మోగిస్తుందన్నారు. రాబోవు 20 ఏళ్లు ఈ దేశాన్ని భారతీయ జనతా పార్టీ మాత్రమే పరిపాలిస్తుందని తెలుపుతూ నరేంద్ర మోడీ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ దేశ ప్రజల యొక్క మన్నలను పొందారన్నారు. ఎంతో సాహసోపేతమైన నిర్ణయాలైన పెద్ద నోట్ల రద్దు , ట్రిబుల్ తలాక్ రద్దు ,ఆర్టికల్ 370 రద్దు,వర్ఫ్ అమెండ్మెంట్ బిల్‌కు ఆనేక సవరణలతో ప్రవేశపెట్టడం వలన పేద ముస్లింలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలుపుతూ ఒంగోలు నగరంలో ఇంత పెద్ద ఎత్తున ఏ పార్టీకి లేని విధంగా దాదాపు 60 కూడళ్లలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం ఒక చరిత్ర అన్నారు. రాబోవు రోజుల్లో ఈ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రజల్లోకి వెళ్లి ఒక బలమైన శక్తిగా తయారవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, ఆ పథకాలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలకు తెలియజేసి పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తారని నమ్ముతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమానూరు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ బిజెపి పార్టీని క్రింది స్థాయినుండి బలో పేతం చేయాలని సంకల్పించి 2047 నాటికి విక జిత్ భారత్ దిశగా పార్టీని ప్రకాశం జిల్లాలో తయారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పివి శివారెడ్డి, జిల్లా ఇంచార్జ్ రవి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి శివాజీ యాదవ్, రాయపాటి అజయ్ కుమార్, దండు శ్రీనివాసరావు, కాటా రాధాకృష్ణమూర్తి, కావూరి వాసు, కటారి సుధాకర్ యాదవ్, ఆనంద్, పువ్వాడ దామోదర్, రాజశేఖర్, లక్ష్మణ్, పి తిరుమలరావు, తీగల సత్యవతి, గుర్రం రంగనాథ్, గుర్రం సత్యనారాయణ, శివ, తదితరులు పాల్గొన్నారు.





## పోలీసుల విచారణకు హాజరైన డాక్టర్ ప్రభావతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి సోమవారం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం 1:30 గంటలకు విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు పై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈ కేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. అందులో భాగంగా సోమవారం ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

## ఎంపిడిఓలను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఎంపిడిఓలను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వర్క్ ఫ్రమ్ హెూం సర్వే,సీ జివిస్డబ్ల్యుఎస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, గ్రామ పంచాయతీల వర్గీకరణ సర్వే , జియో కో ఆర్డినేట్స్ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాట్లాడుతూ రానున్న మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ లక్ష్యానికి గాను ఇంతవరకు కేవలం 2 వేల 664 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది కావున ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన లబ్దిదారులకు అందించే అదనపు ఆర్థిక సహాయంపై, ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుక, రాయితీపై అందించే సిమెంట్, నిర్మాణ సామాగ్రి, తదితర విషయాలపై లబ్దిదారులకు అవగాహన కలిగించి, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యక శ్రద్ధ తీసుకో వాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలను త్వరగా పూర్తీ చేసేలా సంబంధిత మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో పిల్లలు మరియు మహిళల పోషకాహార స్థితిలో మెరుగుదల సాధించడానికి ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బేబి పుట్టిన తరువాత మొదటి 1000 రోజులపై దృష్టి పెట్టడం, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశలో ఉన్న బాలికలు, 06 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడమని కలెక్టర్ తెలిపారు. ఐసిడిఎస్., విద్య, హెల్త్, ఎంపీడిఓలు, మునిసిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోవు మూడు నెలలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,500 ఫారం పాండ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఈ వారం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఫారం పాండ్ నిర్మాణం పూర్తీ చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ కృషి చేయాలన్నారు. అలాగే నిర్దేశించిన లక్ష్యం మేరకు పని దినాలు కల్పించాలన్నారు. జిల్లాలో ఏప్రిల్, మే నెలలో మూగ జీవాలకు త్రాగు నీరు అందించాల్సిన భాద్యత మనపై ఉందని, అందులో భాగంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుటకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పనులు జరుగు ప్రదేశాల్లో తాగునీరు, షేడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేసారు. సగటు కనీస వేతనం రోజుకు 300 రూపా యలు తగ్గకుండా ఉండేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ వేజ్ సీకర్స్కు అవగాహన కల్పించి పనులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. డిఎల్డిఓ లు, ఎంపిడిఓ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వర్క్ ఫ్రమ్ హెూం సర్వే యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటనాయుడు, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ బాల శంకర రావు, సిపిఓ వేంకటేశ్వర రావు, పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.






## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### డల్లాస్‌లో కేంద్రమంత్రి పెమ్మసానితో చర్చించిన ఎమ్మెల్యేలు కందుల, కూన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 6)

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అమెరికా దేశంలోని డల్లాస్ నగరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను మార్కాపురం, ఆముదాలవలస ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, కూన రవికుమార్‌లు ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొన్ని రహదారులు మరమ్మత్తులకు గురయ్యాయని, మరి కొన్ని ప్రాంతాల్లో రహదారుల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రహదారులకు నిధులు మంజూరు చేయాలని వారు కేంద్ర మంత్రికి వివరించారు. అందుకు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కూన రవికుమార్‌లు మీడియాకు తెలిపారు.

## యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపికైన వారికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ నియామక పత్రాలు అందజేశారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదు. యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని జిల్లా ఎస్పీ సూచించారు. వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతో ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన పీవీఎన్ఆర్ ప్రైవేట్ గ్రూప్ వారి సౌజన్యంతో ఈ నెల 16వ తేదీన యర్రగొండపాలెంలో నిరుద్యోగ యువతకై నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 32 మందికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఉపాధి వైపు నడిపించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా తిరుపతిలోని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ కంపెనీకి 5 మంది, వైజాగ్ లోని లింగువా ఫ్రాంకా సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీకి 10 మంది, హైదరాబాద్ లోని జొమాటో వేర్ హౌస్ కంపెనీకి 17 మందికి అన్ని ఉచిత సదుపాయాలతో నెలకు రూ.15000 నుండి రూ. 20,000 కనీస వేతనంతో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు జీతం ఎంత వస్తుందనే అంశంపైన డిసిషన్ ఉండకూడదని, మొదట చిన్న ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా కష్టపడి పనిచేయడం అనేది ఒక (తరువాయి 4లో...)

## డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సదస్సులో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

4



# యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

అలవాటుగా మార్చుకోవడంతో పాటు ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగం రావడమే ముఖ్యం కాదని అందులో రాణించడం కూడా అంతే ముఖ్యమన్నారు. తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి పది మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏది లేదని, యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు. చదువుకున్న యువత మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలని, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారని, ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని సూచించారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పీవీఎన్ఆర్ ప్రైవేట్ గ్రూప్ సీఈఓ పి గోపీచంద్, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.







# డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సదస్సులో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

ఎస్సీల విద్య, ఆర్థిక, సామాజిక సాధికారికత అంశాలపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగిన చింతన్ శివిర్ సదస్సుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో సోమ, మంగళ వారాలు రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరయ్యారు. మొదటి రోజు ఈ సమావేశంలో దివ్యాంగుల సంక్షేమం, ఎస్సీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్పులు, ఎస్సి హాస్టళ్ల నిర్మాణం, మరమ్మతులు, ప్రధానమంత్రి యంగ్ ఎచీవర్స్ స్కాలర్షిప్ అవార్డ్స్ వైబ్రంట్ ఇన్ ఇండియా, పీఎం అజయ్ , అటల్ వయో అభ్యుదయ యోజన, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, తదితర అంశాలపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది. వీటితో పాటు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం అమలు, హిజ్రాల సంక్షేమంపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది.




# రాములవారు, సీతమ్మల ఊరేగింపు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 7)

శ్రీరామనవమి సందర్భంగా షిరిడీలో కందుకూరు ,కొండేపి నియోజకవర్గ స్థాయి భక్తబృందం ఆధ్వర్యంలో తెలుగువారి సాంప్రదాయ ప్రకారం మంగళ వాయిద్యాలతో షిరిడి పట్టణము నందు రాములవారు సీతమ్మల ఊరేగింపు చేశారు. తెలుగువారి డోలు, సన్నాయిల వాయిద్యాలను ఎన్నడూ చూడని మహారాష్ట్ర వాస్తవ్యులు ఎంతో సంతోషంతో ఊరేగింపులో తెలుగు వారితో కలసి చిందులు వేయటం ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రం నుంచి అందులో కందుకూరు, కొండేపి నియోజకవర్గాల సాయి భక్త బృందం షిరిడీలో ఊరేగింపు, పానకం, వడపప్పు, పంచుతూ సీతారాముల పటాలను పట్టుకుని గంధంతో ఊరేగింపుగా సాయిబాబాని దర్శించుకుని, షిరిడీలో శ్రీరామనవమి ఘనంగా జరుపుకున్న తెలుగువారిని చూసి మహారాష్ట్ర వాస్తవ్యులు హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి కందుకూరు డిపో ఆర్టీసీ కండక్టర్ కే శ్రీనివాసరావు, గురు స్వామి నాగయ్య, జివి రావు,చక్రి తదితర భక్తులు పాల్గొన్నారు.




## జొన్న పంటకు కనీస మద్దతు ధర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అర్జునరావు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

జిల్లాలోని ఆరు మండలాల్లో వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు జొన్నలను కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడానికి ప్రణాళికలు తయారు చేసి కొనుగోలు ప్రక్రియ మొదలు పెట్టామని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అర్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. మర్రిపాడు, వరికుంటపాడు, ఆత్మకూరు, పొదలకూరు, కలువాయ మరియు చేజర్ల మండలాలు జొన్నలను జొన్నలు హైబ్రిడ్ వెరైటీ 3371,జొన్నలు మాల్దండి వెరైటీ 3,421 రైతులు సాగు చేశారన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాలలో అమ్మకాలు చేసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# కుటుంబంలో తల్లి ఆరోగ్యం కోసం ప్రాధాన్యత ఇవ్వాలి

## డాక్టర్ పసుపులేటి వసుమతి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

ఒకతల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పసుపులేటి వసుమతి పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 థీమ్ ఆరోగ్యకర ఆరంభాలు,ఆశాజనక భవితవ్యాలు కార్యక్రమంలో సోమవారం ఆమె మాట్లాడారు. నెహ్రూ యువకేంద్ర నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో చైతన్యపురిలోని రిచ్ నర్సింగ్ కాలేజీ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీ, అవగాహన సదస్సును డాక్టర్ పి.వసుమతి ప్రారంభించి మాట్లాడుతూ ఒక కుటుంబంలో తల్లి యొక్క ఆరోగ్యంకోసం ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంఅనేది దేశ భవిష్యత్తు నిర్మాణానికి, మానవజాతి మనుగడకు అత్యవసరమని ఆమె అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క 2025 థీమ్ ఆరోగ్యకరమైన ప్రారంభం-ఆశాజనక భవిష్యత్తు ఈ థీమ్ తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం, మనుగడను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందన్నారు. నివారించదగిన ప్రసూతి, శిశు మరణాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న జీవన విధానం, మత్తుపదార్థాల వినియోగం, పని ఒత్తిడి, నిద్రలేమి కారణాలతో రోగాలు చుట్టుముడుతున్నాయని. ప్రధానంగా మెడ, నడుము, మోకాళ్ల సమస్యలు, డయాబెటిక్, థైరాయిడ్, బీపీ, గుండె, కిడ్నీ, కాలేయం, మానసిక సమస్యలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. ఇందులో ఎక్కువ శాతం మంది జీవనశైలి విధానంవల్లే రోగాలు కొని తెచ్చుకుంటున్నారని, సరైన ఆహార నియామాలు, తగినంత వ్యాయామం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చుఅని అన్నారు. అందుకే ప్రతిఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకొంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు.

# కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పై ప్రభుత్వం దృష్టి

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులు, షేర్ హోల్డర్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏపిఐఐసికి అప్పగించి పరిశ్రమల ఏర్పాటు చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన మొదల్కైన అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై దృష్టిపెట్టిందని, రైతులు, కార్మికులు ఆలోచించి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 124 ఎకరాల భూములను ఎపిఐఐసికి అప్పగించి పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా 10వేల ఉద్యోగాలు పరోక్షంగా, మరో 30వేల ఉద్యోగాలు మొత్తం సుమారు 40వేల వరకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులు చర్చించుకుని తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్మికులు తమకు చెల్లించాల్సిన 24కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు. అలాగే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల తాను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే కలెక్టర్ల కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయమై సీఎంకు వివరించగా, సానుకూలంగా స్పందించిన సీఎం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. అలాగే ఎపిఐఐసికి ఫ్యాక్టరీ భూములు అప్పగించి పరిశ్రమలు ఏర్పాటు చేయడం, పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఆమె వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులతో ప్రాథమికంగా చర్చించామని, రైతులు, కార్మికులు తెలిపిన అభిప్రాయాల మేరకు మరోసారి సీఎంతో చర్చించి, సీఎం ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ విషయమై అందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆమె చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ షుగర్ కేన్ జాన్ విక్టర్, రైతు సంఘాల నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ, షేర్ హోల్డర్లు, పలువురు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.




# కుటుంబ కలపలతో యువకుడు ఆత్మహత్య

## ఆర్థిక సమస్యలే కారణం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 7)

కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం పట్టణంలోని సాయిబాలాజీ థియేటర్ రోడ్డులో జరిగింది. వివరాలలోకి వెళితే పట్టణంలోని కామిశెట్టి నాగరాజు కుమారుడు ఫణీంద్ర (24) కారును బడుగలకు తిప్పుతున్నాడు. చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. గతంలో బెట్టింగులకు, జూదానికి అలవాటుపడి సుమారు 15 లక్షలు అప్పుచేయగా తలిదండ్రులు ఆ అప్పును తీర్చారు. కాగా సోమవారం తనకు లక్ష రూపాయలు డబ్బులు కావాలంటూ తల్లిదండ్రులను అడిగాడు. ఈ విషయమై ఫణీంద్రకు కుటుంబ సభ్యులతో వాగ్వివాదం జరిగింది. తల్లిదండ్రులు డబ్బులిస్తామని చెప్పినప్పటికీ క్షణికావేశానికి లోనైన ఫణీంద్ర గదిలోనికి వెళ్లి తలుపులు బిగించుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనా స్థలాన్ని మార్కాపురం టూటౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్రావు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని తండ్రి నాగరాజు హోల్సేల్ దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన కుమారుడు ఉన్నత స్థితికి వెళ్లి వృద్ధాప్యంలో పోషిస్తాడనుకుంటే కళ్లెదుటే ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందడటంతో మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నాగరాజుకు ఇద్దరు కుమారులు కాగా పెద్దకుమారుడు ఫణీంద్ర, రెండవ కుమారుడు 10 వ తరగతి చదువుతున్నాడు.

# రామేశ్వరం రైలు ప్రయాణం మరింత సులభతరం

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)



రామేశ్వరం రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనున్న పంబన్ వర్టికల్ లిఫ్ట్ సీ బ్రిడ్జ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 7న ప్రారంభించిన విషయం దేశానికి గర్వకారణమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, రవాణా సౌకర్యాలకు పెద్దపీట వేసే విధంగా ప్రధానమంత్రి మోదీ చేపడుతున్న ప్రాజెక్టులలో పంబన్ బ్రిడ్జ్ ఎంతో కీలకమైనది. వందేళ్ళుగా సేవలందించిన పాత బ్రిడ్జ్‌కు ప్రత్యామ్నాయంగా 2.08 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన ఈ కొత్త బ్రిడ్జ్ ద్వారా రామేశ్వరం ప్రయాణం వేగంగా, సురక్షితంగా మారుతుంది. ఉత్తరాది నుండి దక్షిణానికి వారణాసి, అయోధ్య నుండి రామేశ్వరం వరకు నేరుగా రైళ్లు రావడం ద్వారా ఈ ప్రాంతానికి మతపరమైన, పర్యాటక పరమైన ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. ఇదంతా మోదీ దూరదృష్టి వల్లే సాధ్యమైందని ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోందని రాజేశ్వరి పేర్కొన్నారు.



# ఈ వ్యర్థాలతో ఆరోగ్య సమస్యలు

## నెల్లూరు డిఆర్ఓ ఉదయ భాస్కర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

ఈ వ్యర్థాల అనర్థాలను తెలుసుకుని మన ఇంటిలో, పని ప్రదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించుకోకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తాయని జిల్లా రెవెన్యు అధికారి జె. ఉదయ భాస్కర్ రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఇ-వ్యర్థాలు తొలగింపుపై ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ వెంకట రమణతో కలిసి డి ఆర్ ఓ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ, ఈ-వ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం, ఆర్సెనిక్ వంటి ప్రమాదకర పదార్థాలను కలిగి ఉంటాయని , వీటిని పీల్చడం, తీసుకోవడం లేదా చర్మాన్ని తాకడం ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తా యన్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడంతో, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఈవేస్ట్ పర్యావరణానికి పెద్ద సవాలుగా మారాయని , మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్‌లు, బ్యాటరీలతో సహా మిలియన్ల కొద్దీ పాడైపోయిన ఎలక్ట్రానిక్ పరికరాలను పారవేయకపోతే కాలుష్యానికి దోహదం చేస్తాయన్నారు. హానికరమైన పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి, విలువైన వనరులను తిరిగి పొందడానికి శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఇవ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం చాలా అవసరమన్నారు. పాత ఎలక్ట్రానిక్ వస్తువులను పునర్వినియోగం చేసేలా అధీకృత ఇవ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ వ్యర్థాలతో నేల, నీరు, వాయు కాలుష్యాలు ఏర్పడతాయన్నారు. ప్రమాదకర పదార్థాలు భూగర్భ జలాల్లోకి చేరి, తాగు నీటి, సాగునీటి వనరులను కలుషితం చేస్తాయన్నారు. ఇవ్యర్థాల ఫలితాలు దానిని నిర్వహించే విధానంపై ఆధారపడి ఉంటాయని, సరిగా పారవేయకపోతే కాలుష్యంతో అనారోగ్య సమస్యలతో ఆర్థిక నష్టాలను కలిగిస్తాయన్నారు.

# ఘనంగా బ్రిలియంట్ కంప్యూటర్స్ 30వ వార్షికోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

సోమవారం అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ సంస్థ ప్రధాన కార్యలయంలో ఘనంగా 30వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ న్యామతుల్లా బాషా, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహూరలు భారీ కేక్ కట్ చేసి సిబ్బంది, విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో డాక్టర్ న్యాయతుల్లా బాషా మాట్లాడుతూ సాంకేతిక విద్యతో అత్యంత ఉపయోగ కరమైన కోర్సులను ప్రకాశం జిల్లాకు అందించడంలో సంస్థ ఎప్పుడు ముందుంటుం దన్నారు. నేటి ప్రపంచాన్ని శాశిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషిన్ లేర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్ యాప్ డెవలపింగ్, సైబర్ సెక్యూటిటీస్ మొదలగు కోర్సు లను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. కంప్యూటర్ శిక్షణ తో పాటు ఉన్నత సాఫ్ట్ వేర్ సంస్థలు అయిన (మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, ఏఎస్ డబ్ల్యూ) లాంటి మరెన్నో సంస్థల నుంచి అథరైజేషన్ పొంది సర్టిఫికేషన్సును అందిస్తున్న ఏకైక సంస్థ అన్నారు. దీంతో పాటు ఫారన్ ఎడ్యుకేషన్, సాఫ్ట్వేర్ డెవలప్ మెంట్, వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్లను ప్రకాశం జిల్లా వాసులకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వంద మంది పేద విద్యార్థులకు జాబ్ ఓరియంటెడ్ కోర్సులు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదిలోపు సంస్థ ప్రధాన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

# కోటి సూర్య నారాయణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

శ్రీరామనవమి పురస్కరించుకొని ఒంగోలులో కోటీస్ షాపింగ్ మాల్ అధినేత కోటి సూర్య నారాయణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ టంగా.సాంబశివరావు పాల్గొని చలివేంద్రం ప్రారంభించారు అనంతరం తైక్వాండో నందు ప్రకాశం జిల్లా తరుపున ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్, ప్రతిభ సర్టిఫికెట్స్ తో అభినందించినారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ పెద్దలు శివశంకర్, సోమ సుబ్బారావు, ఈమని బలరాం, రవికుమార్, మాస్టర్ బాషా, ఏఆర్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రంగమన్నార్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పంచారు.

# జనార్ధనకు అభినందనలు తెలిపిన కిషోర్






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

జనసేన నాయకులు జనార్ధన్ నూతనంగా ప్రారంభించిన జనసైనికులు వ్యాపారం మైపాడు గేటు వద్ద నూతనంగా ప్రారంభించబడిన కారుణ్య ఆటోమొబైల్స్‌కి జనసేన నాయకులు కిషోర్ గునుకుల విచ్చేసి అభినందనలు తెలిపి వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరగాలని జన సైనికుని నూతన వ్యాపారాన్ని మద్దతుదారులు సహకరించాలని కోరారు.

# జాప్యం లేకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 583 అర్జీలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 583 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 583 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 245, మున్సిపల్‌శాఖకు సంబంధించి 39, సర్వేకు 51, పంచాయతీరాజ్‌శాఖకు 43, పోలీస్ శాఖకు సంబంధించి 94 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# క్విస్ కళాశాలలో ఐదు రోజుల డ్రోన్ వర్క్ షాప్ ప్రారంభం

## ఎన్ఐటీ రూర్కెలా, క్విస్ కాలేజి సంయుక్త నిర్వహణ కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో బూట్ క్యాంప్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీ, వినియోగంపై ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభమైంది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ ఐటీ రూర్కెలా సంయుక్తంగా ఈ క్యాంప్ ని నిర్వహిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సౌజన్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలిపారు. రామానుజన్ సెమినార్ హాలులో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఐటీ మిశ్ర ప్రొఫెసర్ కౌశిక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కో – ఆర్డినేటర్‌గా ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజి వ్యవహరించగా క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కౌశిక్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ రానున్న కాలంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి అవకాశం రావడం మీరందరూ చేసుకున్న అదృష్టం అని, దాన్ని సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడిన డాక్టర్ సుబ్బారావు డ్రోన్ టెక్నాలజీ అనేది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎన్ ఐటీ రూర్కెలా లాంటి పెద్ద ఇన్ స్టిట్యూషన్స్ నుంచి ఇలాంటి వర్క్ షాప్‌లు జరగడం మీకు ఎంతగానో ఉపయోగకరం అని అన్నారు. ఈ సర్టిఫికెట్‌కి చాలా విలువ ఉంటుందని, నిజానికి ఇలాంటి అవకాశం చాలా అరుదుగా లభిస్తుందని, క్విస్ కళాశాల విద్యార్థులకు మీకు లభించడం అదృష్టంగా భావించి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్విస్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చక్కటి విద్యను, రిసెర్చ్ వర్క్ చేసేలా చక్కటి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ..ఇటీవల కాలంలో డ్రోన్ వినియోగం విపరీతంగా పెరిగిందని, విజయవాడ వరదల్లో, పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి క్షుణంగా ప్రతి అంశాన్ని తెలిసి నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ ఐటీ రూర్కెలా వారు కార్యక్రమంలో పాల్గొన్న కాలేజి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ చల్లారామ్, హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి బూట్ క్యాంప్స్ వల్ల తమకు మరిన్ని విషయాలు తెలుస్తాయని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి వర్క్ షాప్ లను సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.






# తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఏప్రిల్ 7)

తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. ఉచిత దర్శనం కోసం కంపార్ట్మెంట్‌లో వేచి ఉండాల్సిన అవసరం లేదు. నేరుగా క్యూలైన్‌లో వెళ్లవచ్చు. ఉదయం 7 గంటల తరువాత వెళ్లే సర్వదర్శనం భక్తులకు 8 గంటల సమయం పడుతుంది. 300 శీఘ్రదర్శనంకు 2-3 గంటల సమయం పడుతుంది. సర్వ దర్శనమ్ టోకెన్ పొందిన భక్తులకు 3 నుండి 4గంటల సమయం పడుతుంది. ఆదివారం స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 72,960గా పేర్కొన్నారు. 23,126 మంది భక్తులు ఆదివారం స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఆదివారం స్వామి వారి హుండీ ఆదాయం 3.63 కోట్లుగా టీటీడీ తెలిపింది.

# అడవి తల్లి బాటకు పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమానికి అభినందనలు

## నియోజవర్గ జేఏసీ నాయకుడు తాటి యల్లమంద

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 7)

అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు వెళ్ళి ఆదివాసులకు అండగా ఉంటామంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భరోసా ఇవ్వటం ఎంతో అభినందనీయమని కొండపి నియోజకవర్గ జేఏసీ నాయకుడు తాటి యల్లమంద సోమవారం అభినందనలు తెలిపారు. గిరిజనుల గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాలలో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, పాఠశాలలు తాగునీటి సౌకర్యం ఆరోగ్య కేంద్రాలు అంగన్‌వాడీ కేంద్రాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. జేఏసీ తరపున పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు.






# దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పకుండా వ్యాయామం చేయాలి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 7)

మండలంలోని గ్రామాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండటానికి కావలసిన పద్ధతులను, చుట్ట ,బీడీ, సిగరెట్ తాగే అలవాటు ఉన్నవారు, పూర్తిగా మానుకోవాలని అలాకాని పరిస్థితిలో క్యాన్సర్ గురికావచ్చని, ఊబకాయం కారణంగా బీపీ, షుగర్ ,కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వంటివి రాకుండా ఉండటానికి ఆహార నియమాలు మార్చాలని, బీపీ, షుగర్, గుండె జబ్బులు, మూత్రపిండా వ్యాధులు మొదలైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పకుండా వ్యాయామం చేయాలని, విద్యార్థులు, వృద్ధులకు ఆరోగ్య జాగ్రత్తలు ఆహార అలవాట్లు పరిసరాలు పారిశుద్ధ్యం, ప్రాణాయామం, వ్యాయాయం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, జీవనశైలి ఒంటి అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కృష్ణ చైతన్య, రవి కిరణ్, మల్లికార్జున, ఉమిర విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**శారీరక శ్రమతోనే ఆరోగ్యం**

**ఆకుల మహేందర్ రెడ్డి, నెహ్రూ యువకేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్**

శారీరక శ్రమ కలిగినప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, అందుకే శారీరక వ్యాయామం తప్పనిసరని అన్నారు. జంక్‌ఫుడ్స్, వేపుళ్లు తినడం తగ్గించాలని. ఉప్పు, పంచదారను మితంగా తీసుకోవాలని. పిల్లలకు చిన్నప్పటి నుంచి ఆరోగ్య జీవన విధానాన్ని అలవాటు చేయించాలని అప్పుడే వారు పెద్దయ్యాక కూడా ఎటువంటి రోగాలు లేకుండా జీవించగలుగుతారని ఆయన అన్నారు. ఫైబర్ కలిగిన ఆహారం, తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలని, మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా, పనిఒత్తిడి తగ్గించుకోవడానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కొంత సేపైనా ఆనందంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చును, తమ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ వసుమతిని నర్సింగ్ కాలేజీ సిబ్బంది, పీహెచ్‌పీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ దుర్గారెడ్డి, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్ వై కే కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి సహకరించండి

## రూ.4 కోట్ల 10లక్షల నిధులకు గ్రీన్ సిగ్నల్
## శ్రీశైలం ఐటిడిఏ పీవోతో ఎమ్మెల్యే జూలకంటి భేటీ



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 7)**

మాచర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న చెంచు, ఎరుకల, యానాది, సంచారా, సుగాలి తదితం షెడ్యూల్ కులాల వారిని ఆదుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్ట్ పివో వెంకట శివ ప్రసాద్‌ను సోమవారం కోరారు. శ్రీశైలంలోని సుండిపెంట ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులను కలసిన ఆయన నియోజకవర్గంలో గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం వారికి పక్కా గృహాలు, తాగునీరు, విద్యాలయాలు, హాస్పిటల్స్ వంటి నిర్మాణాలకు ఆర్థిక చేయూత ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే సంచార జీవితంలో ఉన్న కొంత మంది గిరిజనులకు రేషన్, ఆధార్ కార్డులు లేవని, ఐటీడీఏ ద్వారా స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే నిధులలో సింహభాగం వెనుకబడ్డ మాచర్ల నియోజకవర్గంలోని గిరిజనులకు కేటాయించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే వినతులపై స్పందించిన పిఓ వెంకట శివ ప్రసాద్ సాధ్యమైనంతవరకు నిధులను కేటాయించి వెల్దుర్తి, మాచర్ల రూరల్ మండలం, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాల్లోని గిరిజన సంక్షేమానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

**పనులు ప్రారంభించండి, వెంటనే నిధులు ఇస్తాం**

దశాబ్దాలుగా రెంటచింతల మండలంలో గిరిజనులకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల అందుబాటు లేక, వసతి గృహంలోని తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి నేతృత్వంలో గిరిజన బాలుర సంక్షేమ పాఠశాల నూతన నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. 2025 ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేకంగా కలసి, రెంటచింతలలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.నిధులు కేటాయించాలని ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను కలిసిన ఎమ్మెల్యే జులకంటి. రెంటచింతల గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించిన నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పివో వెంకట శివప్రసాద్ గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ విడుదల చేసిన జీవో నెంబర్ 44 ప్రకారం కేటాయించిన నిధులు రూ.4 కోట్ల 10 లక్షల 90 వేలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐటీడీఏ డిఈ ఇంతియాజ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం స్థాయి నాయకులు పాల్గొన్నారు.

---

# దివ్యాంగుడికి ఉపాధి కల్పించిన సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)**

సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని పెదారివీడు మండలం సుంకేసుల గ్రామంలో నివసిస్తున్న అబ్రహం కరెంటు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. అబ్రహం కుటుంబ పోషణ నిమిత్తం దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష మాట్లాడుతూ అబ్రహం మా ట్రస్టు వద్దకు వచ్చి నేను ఎటువంటి పని చేయలేకపోతున్నాను ,తినడానికి తిండి లేదు, ఉండటానికి ఇల్లు లేదు, నాకు ఇద్దరు పిల్లలు, వాళ్లను కూడా పోషించలేక నా భార్య నేను చాలా ఇబ్బందికి గురవుతున్నాము. దయచేసి సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేకమంది సహాయం పొందారని తెలిసి మీ దగ్గరకి రావడం జరిగింది అని చెప్పారు. నేను వెంటనే వారి గ్రామానికి వెళ్లి వారి యొక్క పరిస్థితిని పరిశీలించి నిజంగా పేధస్థితిలో ఉన్న వీళ్ళకి తగిన న్యాయం చేయాలని అనుకొని దాత ప్రవాస భారతీయుడు ఎం.నరేష్ కుమార్ సహాయం చేసిన 45 వేల రూపాయలతో ఈరోజు వారి కుటుంబాన్ని మొత్తం పోషించుకునే విధంగా బొంకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు కూడా పాల్గొని మేము చేసిన కార్యక్రమానికి వారు చాలా సంతోషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి నీటి సదుపాయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)**

బంగారు బాల్యం, "వాటర్ బెల్" కార్యక్రమంలో భాగంగా సోమవారం కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశీపురం, కాశిరెడ్డి నగర్, దేవాంగ నగర్, టకారి పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు."వాటర్ బెల్" కార్యక్రమం విజయవంతం చేయాలంటే, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ నీరు తాగడం యొక్క అవసరాన్ని గుర్తించి, ప్రతి గంటకు ఒకసారి నీరు తాగే అలవాటును అలవరుచుకోవాలని కెఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలానే ఉద్దేశం తోనే ప్రతి రోజు ఉచిత నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు "వాటర్ బెల్" కార్యక్రమం యొక్క లక్ష్యం, దాని ప్రయోజనాలను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ వివరించారు. తల్లిదండ్రులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, వాటర్ బాటిల్స్ తెచ్చుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. మంచి నీరు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మావతి, ఉపాధ్యాయులు ఈ. శైలజ, వి. కల్పన, ఎస్. కె కరీమున్నిసా బేగం, ఇతర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

---

# బాధితుల పక్షాన నిలిచి తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ దామోదర్
## మీ కోసంకు 92 ఫిర్యాదులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమమును జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు స్వయంగా మాట్లాడి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా శ్రీరామ్ హాస్పిటల్ మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

స్థానిక రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు 45 నిమిషాలు నడక, శారీరక వ్యాయామం చేయడం వలన గుండె జబ్బులు, ఊబకాయం, అనేక దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ఆరోగ్యకరంగా ఉంటామని, ప్రతిరోజు నడక అనేది మానసిక శ్రేయస్సుతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుందని తెలిపారు. రంగారాయుడు చెరువు వద్ద వాకింగ్ చేసే వారి దృష్ట్యా ప్రతి నెలా మొదటి ఆదివారం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా బిపి, షుగర్, హెచ్‌బి పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష ,పల్స్ ఆక్సి మీటర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించామని తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు సుమారు 250 మంది వైద్య సేవలు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ సీనియర్ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ రోజు వాకింగ్ చేయడం వలన స్త్రీలలో పీసీవోడీ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, అనేక అనారోగ్య సమస్యలు దూరం చేయవచ్చని తెలియజేశారు. అలాగే శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రతినెల మొదటి గురువారం గర్భిణీలకు ఉచితంగా స్కానింగ్ చేయబడుతుందని, దాంతో పాటుగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచితంగా ఓపి, బీపీ, షుగర్, థైరాయిడ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, నరాల స్పర్శ పరీక్ష, ఈసీజీ, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష ఉచితంగా అందిస్తున్నామని, ఎక్స్‌రేలు మిగిలిన రక్త పరీక్షలు రాయితీ మీద చేస్తున్నామని, ప్రకాశం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.









# మొక్కుబడిగా ఫోటోకి పరిమితమైన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఏప్రిల్ 7)

ప్రభుత్వం ప్రాముఖ్యమైన దినాలను పురస్కరించుకొని పలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, చైతన్య యాత్రలు, సమావేశాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అయితే సోమవారం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భారీ ర్యాలీ, అవగాహన కార్యక్రమాలతో నిర్వహించాల్సిన ఆరోగ్యశాఖ నామమాత్రంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే దొరవారి సత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 60 మందికి పైగా ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్న మొక్కుబడిగా బ్యానర్ పెట్టి ఫోటోకి పరిమితమైంది. అత్యధికంగా ఏఎన్ఎం, ఆశ వాలంటీర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా పదిమంది సభ్యులతో ఫోటో కే పరిమితమైంది. ర్యాలీ కానీ, అవగాహన కార్యక్రమం కానీ చేపట్టిన దాఖలాలు కనిపించలేదు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించకపోవడం శోచనీయం ఇలాంటి కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం కార్యక్రమాలు విజయవంతం కాలేకపోతున్నాయి. ఇకనైనా ఆ శాఖ అధిపతులు ఆరోగ్య శాఖలో పని చేస్తూ ప్రణాళిక బద్ధంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించకపోవడంతో ప్రజలు విమర్శలు వాపోతున్నారు.

# మూల్యాంకన ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

ఒంగోలులోని డి.ఆర్.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ నెల 3వ తేదీ నుండి మూల్యాంకన ప్రక్రియ జరుగుతుంది. చీఫ్ ఎగ్జామినర్లు 113 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 680 మంది, స్పెషల్ అసిటెంట్లు 226 మంది, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్ 9 మంది మొత్తం 1,028 పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. వీరు సుమారు 1,78,218 విద్యార్థుల పేపర్లు దిద్దాల్సి వుంటుంది. స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలని అలాగే మూల్యాంకన ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, ఎగ్జామ్స్ ఏసీ శివ కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.





# వేసవిలో పశువులకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 7)

వేసవిలో పశువులకు ఎలాంటి నష్టం జరగకుండా వాటి పోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



సూచించారు. పశుగ్రాసం, షెడ్డుల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేలా పశు సంవర్ధక శాఖ ప్రచురించిన ప్రత్యేక పోస్టర్లను సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, జిల్లా పశుసంవర్ధక అధికారి కె.బేబీ రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

## కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 7)

ఆత్మకూరులో పురపాలక సంఘంలో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. పురపాలక సంఘంలో కుట్టు శిక్షణకు ఆన్‌లైన్‌లో 247 దరఖాస్తులు అందాయి. పురపాలక సంఘ పరిధిలో ముందుగా 95 మందిని ఎంపిక చేసారు. మరో152 మందికి త్వరలో కుట్టు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని మంత్రి ఆనం తెలిపారు. అందరికీ మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు అందజేస్తామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన రావాలని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆత్మకూరు నియోజకవర్గంలో 1297 మందికి శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 47 కుట్టు శిక్షణా కేంద్రాలలో 4967 మందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుంది. జిల్లాలో శిక్షణ, మిషన్ల కోసం 10 కోట్ల 82 లక్షల 70 వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. రాష్ట్రంలో దీపం 2 పథకం కింద నాలుగు లక్షల 43 వేల 634 మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి రెండు కోట్ల 37 లక్షల 80 వేలతో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజే స్తున్నాం. రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 4 వేలు,6 వేలు, 10 వేలు,15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం ఇస్తున్నది. ఆత్మకూరులో రాబోయే రెండు మూడు మాసాలలో 56 కోట్లుతో తాగు నీరు, రోడ్లు, డ్రైన్లు, విద్యుత్తు ,తదితర వాటికి ఖర్చు చేయనున్నామన్నారు. ఆత్మకూరు జిల్లా వైద్యశాలను 300 పడకల ఆసుపత్రికి అభివృద్ధి చేస్తామని, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సూర్యఘర్ పథకం, బీసీలకు 70% రాయితీ, ఓసీలకు 50% రాయితీ. 6.5 కోట్లతో ఆత్మకూరు బైపాస్ రోడ్డు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి రవితేజ వరకు రోడ్, డివైడర్,రోడ్లు ఏర్పాటు, పట్టణాలలో పేదలకు రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి రెండున్నర లక్షలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com